క్లుప్తంగా

వధూవరులకు జెడ్పీ చైర్‌పర్సన్ ఆశీర్వాదం



వధూవరులను ఆశీర్వదిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, ఇతర నేతలు

తాళ్లూరు: మాజీ ఎంపీపీ గొల్లపాటి మోషే కుమారుడు వివాహానికి జిల్లా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ శుక్రవారం రాత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె వధూవరులను ఆశీర్వదించారు. వివాహానికి హాజరైన వారిలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, పోశం మధుసూదన్‌రెడ్డి, గుజ్జుల యోగిరెడ్డి, గుజ్జుల వెంకటేశ్వరరెడ్డి, కటకంశెట్టి శ్రీనివాసరావు, దేవదానం, సర్పంచ్ శ్యాంసన్, మండల కోఆప్షన్ కరిముల్లా, లక్కవరం ఎంపీటీసీ, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

నేడు సుబ్రహ్మణ్య కళ్యాణం

కురిచేడు: సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా మండలంలోని దేకనకొండ గ్రామ సమీపంలోని సింగరయ్య కొండవద్ద శనివారం శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సంతాన సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. ఉదయం 8.30 గంటలకు స్వామివారికి పంచామృత అబిషేకం, 9.30 గంటలకు కళ్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. కురిచేడు నుంచి ఉచితంగా బస్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వివాహ మహోత్సవం పీటలపై కూర్చునే భక్తులు జంటగా రావాలని సూచించారు.

హతురాలి కుటుంబానికి రిలీఫ్ మంజూరు



రిలీఫ్ ఆర్డర్ అందజేస్తున్న తహసీల్దార్ బాలకిషోర్

యర్రగొండపాలెం: స్థానిక అంబేడ్కర్ నగర్‌కు చెందిన తూమాటి చెన్నమ్మ దాదాపు 10 నెలల క్రితం హత్యకు గురైంది. ఆమె కుటుంబానికి ప్రభుత్వం విడుదల చేసిన రూ.4,12,500లు రిలీఫ్ ఆర్డర్‌ను శుక్రవారం తహసీల్దార్ బాలకిషోర్ మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతురాలి కుటుంబానికి అండగా నిలిచి రిలీఫ్ వచ్చేలా చర్యలు తీసుకున్న దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రకు చెన్నమ్మ కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

వెలిగొండకు రూ.2 వేల కోట్లు విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

యర్రగొండపాలెం: పశ్చిమ ప్రకాశాన్ని సస్యశ్యామలం చేసే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ.2 వేల కోట్లు విడుదల చేసి వెంటనే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయిస్తారన్న ఆశతో ఉన్న తరుణంలో గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జిల్లాలో ఉన్న ప్రాజెక్టులన్నింటికీ కలిపి కేవల రూ.414 కోట్లు, అందులో వెలిగొండ ప్రాజెక్టుకు రూ.394 కోట్లు కేటాయించారని చెప్పారు. ఈ నిధులు కాంట్రాక్టర్‌కు ఉన్న బకాయిలకు సరిపోతాయని, ఈ పరిస్థితులను బట్టి చూస్తే ప్రాజెక్టు ఇప్పట్లో పూర్తి అయ్యే పరిస్థితి కనిపించడంలేదన్నారు. సమావేశంలో సీపీఐ నాయకులు డి.శ్రీనివాస్, టీసీహెచ్ చెన్నయ్య, కేవీ కృష్ణగౌడ్, జి.గురునాథం, బి.రామయ్య, ఎం.సాంబశివరావు, ఎన్.తిరుపతయ్య, వై.వెంకటశివయ్య, నూర్జహాన్ పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికతో చదవాలి

పెద్దారవీడు: విద్యార్థులు ప్రణాళికతో చదివితే మంచి భవిష్యత్ ఉంటుందని మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి బి.శ్యామూల్‌జాన్ అన్నారు. మండలంలోని దేవరాజుగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, హోలిస్టిక్ ప్రగతి పత్రాలు, ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్‌లు, డైరీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యాపరమైన అంశాలు, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, 10వ తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయం పోగొట్టుకుని మానసిక ఒత్తిళ్లను అధిగమించాలని సూచించారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ చక్కగా ఉపయోగించుకొని, విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల స్టడీ అవర్‌ను ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. 8వ తేదీన జరగనున్న ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం ఉప విద్యాశాఖాధికారిని పూలమాల, శాలువాతో ఉపాధ్యాయులు సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్‌పి రసూల్, సీనియర్ ఉపాధ్యాయుడు ఎస్‌పీ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

అధ్వానంగా తూర్పుగంగవరం ప్రధాన రోడ్డు

తాళ్లూరు:

మండలంలోని తూర్పుగంగవరం వాణిజ్య కేంద్రంగా పేరుంది. గ్రామంలో దర్శి–చీమకుర్తి ప్రధాన రహదారి చిన్నపాటి వర్షానికి జలమయమవుతోంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రోడ్డు వెంబడి సైడ్ కాలువలు తీసినా గడిచిన ఐదారు నెలల నుంచి అధికారులు పట్టించుకోక పోవడంతో రోడ్డుపై వర్షం నీరు నిలిచి ఉంటోంది. సైడు కాలువల పూడిక తీత పనులు చేపట్టక పోవడంతో రోడ్డు మీదకి చేరిన నీరు మురుగు నీటితో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రజలు, రోడ్డు మీద షాపులు, నివాస గృహాలు, వాహనదారులు అటు ఇటు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. సైడు కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టడం లేదు. అక్రమ కట్టడాలు తొలగించక పోవడంతో నీరు వెళ్లే మార్గం లేక రోడ్డుపైకి మురుగు చేరి దుర్వాసన వస్తోంది. అధికారులకు, ప్రజాప్రతినిధులకు గ్రామ ప్రజలు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తూ తమకేం సంబంధం అంటూ మిన్నకుండిపోతున్నారు. అధికారులు తీరుపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ, మండల, జిల్లా అధికారులు స్పందించి వెంటనే సైడు కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టి అక్రమ కట్టడాలను తొలగించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై నిలిచిన వర్షం నీరు

వర్షం పడితే షాపు తెరవడం కష్టం:



నాది రోడ్డు వెంబడి ఉన్న వెల్డింగ్ షాపు. చిన్నపాటి వర్షం కురిసిందంటే వారం పది రోజులు షాపు ఓపెన్ చేసేందుకు కుదరదు. ఆ సమయంలో కస్టమర్స్ వెనుదిరిగి వెళ్లడం చాలాబాధగా ఉంటోంది.

రవి, తూర్పుగంగవరం

వర్షం పడినప్పుడు ఇబ్బంది:



వర్షం పడినప్పుడు షాపు ఓపెన్ చేయాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఒక్కోసారి కొనుగోలు చేసిన విత్తనాల లోడును దింపుకునేందుకు ఇబ్బందికర పరిస్థితి ఉంటుంది. కొన్నిసార్లు లారీలు వెనుదిరిగి వెళ్తున్నాయి.

మారం శ్రీకాంత్‌రెడ్డి, తాళ్లూరు

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



పెద్దదోర్నాలలో కేక్ కట్ చేస్తున్న సంఘ కాపరులు



క్రిస్మస్ సందేశం ఇస్తున్న పాస్టర్ ప్రభుదాసు

దొనకొండ: స్థానిక గౌతమి డిగ్రీ కళాశాలలో శుక్రవారం అడ్మిన్ నానీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీఎస్ చర్చ్ పాస్టర్ డి.ప్రభుదాసు పాల్గొని క్రిస్మస్ సందేశం అందజేశారు. ప్రేమ, ఆప్యాయతలకు క్రిస్మస్ అద్భుతమైన సూచిక అని, క్రీస్తు చూపిన మార్గంలో సర్వమానవాళి నడవాలని సూచించారు. ప్రిన్సిపల్ రామయోగి, అడ్మిన్ నానీ విద్యార్థులకు క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలిపారు. అనంతరం కేకు కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. అందరూ కలిసి సంయుక్తంగా క్రిస్మస్ విందులో పాల్గొన్నారు. అధ్యాపకులు దేవదానం, వెంకటేశ్వరరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: మండల కేంద్రంలో క్రిస్టియన్ ఇవాంజిలిస్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్‌సీఎం చర్చి గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి భారీగా క్రైస్తవులు హాజరయ్యారు. గుడివాడకు చెందిన దీవార్ ఆఫ్ కర్మేల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు కిరణ్‌పాల్ పాల్గొన్ని దైవ సందేశం వినిపించారు. సెంట్రల్ చర్చి ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ సింగా రాజేష్, రాజంపల్లి శాడీ చారిటబుల్ సొసైటీ డైరెక్టర్ నాగరాజులు 80 మందికి దుస్తులు పంపిణీ చేశారు. పాస్టర్ ఆగస్టీన్ ఆతిథ్యమయ విందు ఏర్పాటు చేశారు. పాస్టర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు యలకపాటి ఇశ్రాయేల్, అధ్యక్షుడు పూర్ణకంటి జేమ్స్, ఉపాధ్యక్షుడు బుట్టిపాల్ స్పర్జన్, సెక్రటరీ సింగా ఏసన్న, ట్రెజరర్ యలకపాటి ప్రేమన్న, జాయింట్ సెక్రటరీ యలకపాటి రంజిత్‌రాజు, రికార్డు రైటర్ డేవిడ్‌రాజు, కమిటీ సభ్యులు దేవుని దాసులు, పాస్టర్ అగస్టీన్, సింగా ఏసుదానం, అశోక్, చంద్రశేఖర్, సుబ్బయ్య పాల్గొన్నారు.

విద్యాశాఖ అసంబద్ధ నిర్ణయాలు రద్దు చేయాలి



ఎంఈఓకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

దర్శి: విద్యాశాఖ అసంబద్ధ నిర్ణయాలు రద్దు చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ డిమాండ్ చేశారు.. శుక్రవారం ఎంఈఓ కాకర్ల రఘురామయ్యకు తమ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందించి ఎంఈఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ పాఠశాలల పని వేలలు పెంపు, 10 శాతం మించి ఉపాధ్యాయులు సెలవులు పెట్టరాదని, ఆంక్షలు మంచి పద్ధతి కాదన్నారు. అత్యవసర సందర్భంలో సెలవులు ఇవ్వక పోవడంతో అనారోగ్యం బారిన పడిన ఉపాధ్యాయలు ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. ఇప్పటికే విద్యార్థుల అపార్ నమోదు విషయంలో ఉపాధ్యాయులు పలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో ఆదివారాలు, పండగ దినాల్లో సైతం పని చేయాలంటూ ఇచ్చిన ఉత్తర్వులపై ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీను, గౌరవాధ్యక్షుడు ఎం.యలమందారెడ్డి, సహాధ్యక్షుడు ఆట్లూరి రామారావు, ప్రధాన కార్యదర్శి పి.ఖాసీం, కోశాధికారి కె.రామారావు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ప్రసాద్‌రావు, ఇట్లా వెంకటేశ్వర్లు, కమ్మా శ్రీను, కె.విజయభాస్కర్, ఈ.నాగిరెడ్డి, పి.ఆదిశేషయ్య, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

సమసమాజానికి బాటలు వేసిన అంబేడ్కర్



యర్రగొండపాలెం: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఇతర నాయకులు

- కూటమి ప్రభుత్వంలో పెరుగుతున్న మత విద్వేషాలు
- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: కూటమి ప్రభుత్వంలో మత విద్వేషాలు, కుల వ్యత్యాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణానికి బాటలు వేసిన అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాల్సి ఉండగా ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం తిలోదకాలు పలుకుతోందని దుయ్యబట్టారు. దళిత మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, తనను కూడా వదల కుండా కేసులు బనాయించారని ఆరోపించారు. దళిత జాతిపై కూటమి ప్రభుత్వం చూపిస్తున్న పెత్తందారి పోకడలు ఆగాలని, ఒక కూటమి నాయకుడి హోటల్‌కు దళితుడు రాకుండా అడ్డుకోవడం తీవ్రమైన చర్యగా పరిగణించాల్సి వస్తోందని, రాజకీయాలను వివక్షతో నింపేస్తూ చీకటి సామ్రాజ్యాన్ని నిర్మిస్తున్న ఈ ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ముందుగా పార్టీ నాయకులు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, ఆదిత్య విద్యాసంస్థల అధినేత సూరె రమేష్, వివిధ విభాగాల నాయకులు వివిధ విభాగాల నాయకులు వై.వెంకటేశ్వరరెడ్డి, ఆర్.అరుణాబాయి, ఏకుల ముసలారెడ్డి, కె.వెంకటేశ్వరరెడ్డి, కె.గురుప్రసాద్, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, ఒ.సుబ్బారెడ్డి, పబ్బిశెట్టి శ్రీనివాసులు, రాములు నాయక్, షేక్ కాశింపీరా, హనుమా నాయక్, షేక్ కాశిం, షేక్ వలి, హరిబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దర్శి: ప్రతి ఒక్కరూ రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలు కొనసాగించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మల ఆదేశాల మేరకు అంబేడ్కర్ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.



దొనకొండ: నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



పుల్లలచెరువు: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ మాజీ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, కౌన్సిలర్ మేడం మోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కేవీరెడ్డి, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, నాయకులు కొడవటి జాన్, కేసనపల్లి నాగేశ్వరరావు, లక్ష్మీరెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

మండలంలోని పోతవరం ఎంపీపీఎస్ స్కూల్లో అంబేడ్కర్ వర్ధంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ధనిరెడ్డి వెంకటరెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఉపాధ్యాయులు మాధవి, బసంతి, ఖాశీం, విద్యార్థులు పాల్గొన్నారు.

దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..

ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీపీ గోళపాటి సుధారాణి మాట్లాడారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే, ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ గంథం ఇర్మియా, కొర్నెలు, వైవీరెడ్డి, గోళ్లపాటి అచ్చయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: డాక్టర్ అంబేడ్కర్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని నటరాజ్ సెంటర్లో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఒంటేరు నాగేశ్వరరావు, చిన్నగుడిపాడు, కటకానిపల్లె సర్పంచ్‌లు వల్లభనేని పవన్‌కుమార్, పిక్కిలి కాశీరావు, సచివాలయ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, దొండేటి కృష్ణారెడ్డి, దూదేకుల కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దూదేకుల ఖాసింపీరా, అమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, గొల్మారి రాజశేఖర్‌రెడ్డి, మస్తాన్, సింగా నాగేశ్వరరావు, అబ్రహాం, కోడి యేసోబు, డేవిడ్, మాండ్ల వెంకటేశ్వర్లు, పల్లా మల్లికార్జున, లాలునాయక్ పాల్గొన్నారు.

కురిచేడు: భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దార్శనికుడని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి పేర్కొన్నారు. అంబేడ్కర్ 68వ వర్ధంతి సందర్భంగా స్థానిక పడమర హరిజనవాడలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సచివాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కె. జోసఫ్, అనిల్, జి.యోగేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. మాజీ సర్పంచ్ పోతిరెడ్డి నాగిరెడ్డి, మజీ సొసైటీ ప్రెసిడెంట్ గోగులముడి లింగారెడ్డి, కోలా సంతోష్‌కుమార్, అంకె కృష్ణ, అంబేడ్కర్ యూత్ నాయకులు జక్రయ్య, వడ్డె రమేష్, దానం, ఏసుపాదం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దొనకొండ: సీపీఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మూడు రోడ్ల కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుందుర్తి చిన్న నరసింహులు, తిరుపతయ్య, కె.కిరణ్‌కుమార్, సంతోష్‌కుమార్, షేక్ మీరావలి, పి.కాశయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, రాయప్ప పాల్గొన్నారు.

త్రిపురాంతకం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నాయకులు శుక్రవారం ఘన నివాళులర్పించారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పలువురు ప్రముఖులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం, ఆళ్ల వెంకటేశ్వరరెడ్డి, దగ్గుల గోపాల్‌రెడ్డి, మల్లికార్జున్, నక్క చిన్నత్రిపురరెడ్డి, లింగయ్య, జయరావు, కోటేశ్వరరావు, బాలనాసర్ పాల్గొన్నారు. అంబేడ్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో బాలవిహార్ స్కూల్లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

పుల్లలచెరువు: మండల కేంద్రంలో శుక్రవారం బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జేసీఎస్ కన్వీనర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎల్.ప్రసాద్ మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఇస్సాక్, రామిరెడ్డి, కాశిం, ఏసోబు, గురవయ్య, సుబ్బయ్య పాల్గొన్నారు.

పెద్దారవీడు: మండల కేంద్రం పెద్దారవీడులో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి సర్పంచ్ దుగ్గెం చెన్నమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షుడు దుగ్గెం దినేష్, కార్యకర్తలు వేశపోగు కరుణాకర్, దుగ్గెం భాస్కర్, వేశపోగు సాల్మన్‌రాజు, నాగయ్య, అచ్చయ్య, బెన్ని పాల్గొన్నారు.



పెద్దదోర్నాల: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



త్రిపురాంతకం: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెద్దారవీడు: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ చెన్నమ్మ, యువకులు



దర్శి: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న దళిత నాయకులు



కురిచేడు: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న నేతలు



దర్శి: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు